

వంశీ

# గోకులంలో రాధ

# గోకులంలో రాధ

వంశీ

ఎమెస్కో

# గోకులంలో రాధ

వంశీ

మొదటి ముద్రణ
ఫిబ్రవరి :1987

రెండవ ముద్రణ
**అక్టోబర్:2007**

వెల : **70/-**

డి.టి.పి
**పల్లవిగ్రాఫిక్స్**

ప్రింటర్స్

ప్రచురణకర్తలు
**ఎమెస్కోబుక్స్**
విజయవాడ-2
ఫోన్: 98499 92890,
email: emescobooks@yahoo.com

# అంకితం

శ్రీ వి. మధుసూదనరావు,

శ్రీ కొమ్మినేని శేషగిరిరావు,

శ్రీ కె. విశ్వనాథ్,

శ్రీ సింగీతం శ్రీనివాసరావు,

శ్రీ భారతీరాజా,

బాపు కె. బాలచందర్, వి.శాంతారామ్, సత్యజిత్‌రే, గురుదత్, బిమల్‌రాయ్, విలియమ్ వైలర్, అకీరాకురసోవా, జోల్టన్ ఫాబ్రి, క్రిస్టోఫ్ కిస్లోవస్కీ, స్టాన్లీ కూబ్రిక్, ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్, ఇంగ్మార్ బర్గ్‌మెన్, ఫెలిని, టార్కవస్కీ, జాన్ హూస్టన్, గెస్సెప్పి టోరంటోర్ ఈ మహానుభావు లందరికీ నమస్కరిస్తూ భక్తితో ఈ నవల సమర్పిస్తున్నాను.

వంశీ

## ఇతర రచనలు.......

వెన్నెల బొమ్మ

రవ్వలకొండ

ఆనాటి వానచినుకులు

గాలికొండపురం రైల్వేగేటు

మహల్లో కోకిల

మంచుపల్లకీ

# గోకులంలో రాధ

ప్రభాత కాంతిలో నీ సున్నితమైన దేహాన్ని తడిపి తడిపి నీలి శిరోజాల్ని జగమంతా పరిచి పరిచి నీ నీడలో నా నీడ కలిసే మధురక్షణం కోసం మన కలల జలతారుని కప్పుకుని నిశ్శబ్దంగా నాకోసం జపిస్తూ తపిస్తూన్న ప్రియా! నీ సుదీర్ఘ లేఖలన్నీ అందాయి...

యుగయుగాలుగా నాకోసం వేచి చూస్తున్న ఒక శోకవనితవైన నిన్ను శరవేగంతో వచ్చి అందుకుని నీ గాఢ పరిష్వంగంలో ఐక్యం అయ్యి, నీలో నేనుగా, నాలో నువ్వుగా జీర్ణమయ్యి నీ చిలిపి కలహాల్ని ఆరగించి, నీ విరహ వేదనని శ్వాసించి, మన కేళీ విన్యాసాల ఉద్గ్రంథ గవాక్షాలు తెరచి, ఓసారి పరిభ్రమించి అనంతరం క్రమించి, రమించి, ఉపశమించి, అలసటతో దగ్ధమై, ఒక విశేషమూర్తిగా రూపాంతరం చెందాలని నా ప్రగాఢమయిన తపన, యాతన, వేదన.

కానీ కాలం?

నన్ను నువ్వు, నిన్ను నేను అందుకోవాలని కాంక్షతో ఎంతగా కాలిపోతున్నామో అంతగానూ దూరం చేస్తుందీ కాలం. ఔను. నేను కాలానికి ఎదురీదలేక, రాసే రాతల్లోనే స్వర్గసౌధాల్ని నిర్మించి, ప్రేరేపించి నిన్ను శోకింపజేస్తున్న పిరికివాడ్ని, నీచుడ్ని, అర్భకుడ్ని ఔనా? లేకుంటే, నీకంటే ఈ ప్రపంచంలో ఎవరూ అధికులు కారని తెలిసికూడా వందల మైళ్ళు దూరం పారిపోయి ఉద్యోగం, ధర్మమంటూ నిన్ను ఆ నది ఒడ్డున ఒంటరిగా వదిలివేయడం నేరంకదూ? పాపం కదూ?

నీ లేఖల్లో జాలిగా జారే కన్నీటి ధారలు ఇక చూడలేను. నీకోసం నేను వచ్చే సమయం ఆసన్నమయింది.

దానిమ్మ గింజలు వెండిపళ్ళెంలో వుంచి నాకోసం దాచిన నవ్వులు కొన్నిటిని అందులో కలిపావా? నీ జడకీ తలగడకీ మధ్య మెత్తగా నలగబోయే మల్లెల్లో వింత పరిమళం నింపావా? నా పాదం మన గడపముందు మోపిన క్షణాన నాకు స్వాగతవచనాలు పలకడానికి సజీవమయిన జాజితీగనించి మొగ్గల్ని విడదియ్యలేదూ?

దేవుడిచ్చిన విలువైన వరానివైన నిన్ను పెంచుకోవాల్సింది, నీతో జీవితం పంచుకోవాల్సిందీ నువ్వు వుంటున్న ఆ ఇంట్లోకాదు–

మనవూరి నదిలో ఎన్నోమైళ్ళు ప్రయాణం చేస్తే కన్పించే నిర్జనమైన, ఎత్తయిన పాపికొండల సమూహం దిగువున దర్శనమిచ్చే మైదానంలో మనమిద్దరమే శ్రమించి నిర్మించుకుందాం అందమయిన కుటీరాన్ని. దానిచుట్టూ వెన్నెల వృక్షాల్ని పాతుకుందాం. నక్షత్రాల్ని పువ్వులుగా పూయించుకుని, శతకోటి చందమామల్ని ఫలాలుగా పండించుకుందాం. తొలకరి జల్లుని, వణికించే చలిని, వెచ్చని సూర్యుడ్నీ అవసరమయినప్పుడు పిలుచుకుందాం. గ్రీష్మంతో పనిలేదని చెప్పేసి వసంతంతోనే బంధుత్వం పెంచుకుందాం.

వార్ధక్యం అక్కడికెప్పుడూ రాదు. నిత్య నూతన యవ్వనమే రాజ్యమేలుతుంది.

శతఘ్నులు ప్రేలి సృష్టి దగ్ధమయినా, యుగాలు అంతరించి మట్టికోటలూ, మహారాజులూ మళ్ళీ మరలివచ్చినా ఏ యుగానికీ చెందనివాళ్ళమై అమరులమై మనం మనంగానే జీవించుదాం ప్రియా!

ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ప్రియుడు ఎన్నో వందలమైళ్ళ దూరం నించీ ఆమెకి రాసిన ప్రేమలేఖ అది. అనుభూతుల్ని ఆహారం చేసుకుని బతుకుతున్న ఆమె పేరు రాధ.

# 2

వాళ్ళది గోదావరి అవతల ముప్ఫైమైళ్ళ దూరంలో ఉన్న సీతానగరం. వాళ్ళ పూర్వీకులు అంతా వేదపారాయణం చేసిన మహానుభావులు. పరమశోత్రీయులు. పెద్దవాళ్ళ ఆజ్ఞ ప్రకారం అతిచిన్న వయసులో గోదావరి ఇవతలి కుమారదేవం

అనేవూర్లో స్కూలు టీచరు విశ్వనాథంగారి అబ్బాయి సూర్యప్రకాశరావుతో పెళ్ళయింది. రజస్వల అయ్యాక పంపే నిమిత్తం తనని పుట్టింటికి తీసుకుపోయారు తనవాళ్ళు.

పుట్టింట్లో ఉంటున్న తన దేహం మనసూ ఎదగసాగాయి. కొత్త వూహ తెల్సింది.

"అబ్బాయి మొన్నే పి.యు.సి. పాసయ్యి, పట్నంలో ఉద్యోగం వస్తే వెళ్ళాడు" అని మావగారు విశ్వనాథం రాసిన కార్డు తండ్రి ఇంటిలో అందరికీ విన్పించినప్పుడు తనూ వింది.

దొడ్లో చిక్కుడు పందిరి కింద కూర్చుని ఒంటరిగా ఆలోచించింది. తన భర్త ఉద్యోగానికి పట్నం వెళ్ళాడన్నమాట. అతనెలా వుంటాడు? జ్ఞాపకం చేసుకోవడానికి ప్రయత్నించింది. అతని రూపం ఎంతకీ గుర్తుకురాలేదు. పెద్దవాళ్ళకి కుర్రాడు నచ్చడం వలన పెళ్ళిచూపుల తంతు జరగలేదు. పెళ్ళి జరుగుతున్నప్పుడు జనం తొడతొక్కిడి, పెట్రోమాక్సు లైట్ల వెలుగు, కొన్ని గంటలపాటు ఎత్తకుండా దించుకున్న తల, భయం, గుండెదడ వీటన్నిటి కారణంగా తన భర్తని చూడకుండానే తన పెళ్ళయిపోయింది.

చూడని భర్తని ఆరోజు నుంచి అందంగా వూహించుకోసాగింది. తన వూహల్లో అందంగా తీర్చిదిద్దుకునేది భర్త సూర్యప్రకాశరావుని.

రజస్వల అయింది.

అసలే అందంగా వూహించుకోవటం అలవాటయిన ఆమెకు మరింత అందమైన వూహలు రావడం మొదలెట్టాయి. ప్రతి వూహలోనూ ముందు భర్త తర్వాత తను. ఇద్దరే. ఆ వూహల్లో ప్రపంచమంతా కెంజాయి రంగులోనూ, నీలం రంగు లోనూ కన్పించేది. బంగారం రంగులో గోదావరి ఇసుక తిన్నెలు వాటిమీద మగత నిద్రపోతున్న తనని చిత్రమైన మరలున్న కొయ్యగుర్రం మీద వచ్చి మునివేళ్ళ కొనల్తో ఆమె కటిస్థలం మీద సుతారంగా మీటి....గిల్లి...లేపి సున్నితంగా ఎత్తుకుని గుర్రంమీద కూర్చో బెట్టుకుని ఎటో తీసుకుపోయేవాడు.

ఒకోసారి పడవవాడిలాగా, మరోసారి లాంచి సరంగులాగా, ఇంకోసారి ప్రవరాఖ్యుడిలాగా కూడా ఊహల్లోకి వచ్చేవాడు. ఎంతకాదనుకున్నా ఊహలలా పడిలేచే కెరటాల్లా వస్తూనే వుండేవి.

వాళ్ళ బామ్మని అడిగిందోసారి మా ఆయనెలా వుంటాడని.

"నీ మొగుడంత తెలివయినవాణ్ణీ అందగాణ్ణీ నా జన్మలో చూళ్ళేదే" అంటూ ముసలామె వర్ణించి చెప్పింది విని, నా కలల్లో కూడా ఇలాగే వున్నాడే అనుకునేది. ఎప్పుడు తన భర్త సన్నిధిలో ఉందామా అని ఆరాటపడేది, ఆవేశపడేది.

అలా కొన్నాళ్ళు గడిచాయి.

విశ్వనాథం భార్య చనిపోయింది.

'పిల్లాడు చూస్తే పట్నంలో వున్నాడు. వండివార్చే దిక్కులేదు. అమ్మాయిని పంపండి' అని విశ్వనాథం మాష్టారు రాసిన ఉత్తరం ఇంటిలో అందరినీ ఆలోచింప చేసింది. చివరికి రాధని అత్తవారి వూరు కుమారదేవం పంపటానికి నిర్ణయించుకున్నారు. జీవితంలో మొట్ట మొదటిసారిగా తను పొందిన ఆనందం అదే.

నీలిరంగు నీటిలో ప్రశాంతంగా ప్రవహించే విశాలమైన గోదావరి రేవులో లాంచి దిగింది. చల్లని నీడ. పైకి చూస్తే విశ్వమంత విస్తీర్ణంతో అందమైన ఆకారం దాల్చి వున్న నిద్రగన్నేరు చెట్టు–తల్లీ తండ్రి బామ్మ రేవు మెట్లు ఎక్కుతుంటే తనూ అనుసరించింది. మామగారు ఎదురయ్యారు. పాదాలకి నమస్కరించింది.

ఏటి వద్దు దిగారు. బంగళా పెంకుటిళ్ళతో, ఎక్కడ చూసినా కొబ్బరి చెట్ల నీడల్తో అందం అల్లీబిల్లీగా అల్లుకుపోయిన వూరది. తనకెంతో నచ్చింది. తను వూరిని చూసి నడుస్తుంటే వూరిజనం తనని చూసి మాట్లాడుకుంటున్నారు.

ఊరుకంటే ఎంతో ఆహ్లాదపరచింది ఏకాంతంగా వున్న అత్తవారిల్లు. నిజంగా అది పర్ణశాలే. దానిచుట్టూ కంది కంపతో కట్టిన దడి. ఆ దడిమీదపడి విరగపూస్తున్న మందార చెట్టు. ఎత్తుగా ఎదిగిన బంతి మొక్కలు, ఇంటిపైకి ఎక్కి విరగకాస్తున్న ఆనపపాదులు అన్నీ...అన్నీ తనకి నచ్చాయి. చెక్కగేటు తెరుచుకుని లోనికి పాదం మోపింది. అంతే.

వింత అనుభూతితో మంత్రించినట్టు ఆగిపోయింది. కారణం తన ప్రియుడు, తన దేవుడు, తన భర్త సంచరించిన నేల అది. అడుగులో అడుగు వేసుకుంటూ లోనికి నడిచింది. క్షణక్షణం అధికం అవుతోంది అదే అనుభూతి.

అతనక్కడ లేడు. వున్నట్టే ఆమె భ్రమ.

అక్కడంతా నిశ్శబ్దం. కానీ, సరస్వతీ మనోహరి, ఖరహర ప్రియ స్పష్టంగా విన్పిస్తున్నాయి.

ఆ క్షణాన అసలు ఆకులే ఆడ్డంలేదు. తను మాత్రం వింధ్యపర్వతం మీదుంది.

తన పుట్టింటివాళ్ళు, మామగారు మాట్లాడుకుంటున్నది ఏదీ తనకు విన్పించడంలేదు. నిశ్శబ్దంగా ఇల్లంతా కలతిరిగింది.

ఎక్కడ చూసినా తన ప్రాణనాథుడు. రెండు రోజుల తర్వాత తన పుట్టింటి వాళ్ళు వెళ్ళిపోయారు. వెళ్తూ తల్లీ బామ్మ ఏడ్చారు. తనకి ఏడుపు రాలేదు. ధ్యాసంతా భర్తమీదే మరి. "కోడలు మనింటికి వచ్చేసింది వీలు చూసుకుని రా" అని సూర్యప్రకాశానికి వుత్తరం రాశాడు విశ్వనాథం మాస్టారు.

జవాబు రాలేదు.

మరో పది రోజులు పోయాక ఇంకో ఉత్తరం రాసారు.

జవాబు రాలేదు.

రెండు వారాలు పోయాక ఇంకో ఉత్తరం రాసారు.

జవాబు రాలేదు.

ఒక్క జాబు కూడా ఇవ్వనందుకు మిత్రుడయిన పోస్టుమాస్టరు సుబ్రమణ్యాన్ని తిట్టి పది కార్డులు అందుకుని ఒకేసారి రాసేశారు విశ్వనాథం.

కొన్నాళ్ళకి వీటన్నిటికీ జవాబుగా రెండు పెద్ద పెద్ద ఉత్తరాలు వచ్చాయి. ఒకటి మాస్టారు పేరున రెండోది తన పేరున. స్వర్గాన్ని ఆ స్వర్గంలో తన రూపాన్ని ఆరోజే ఆ ఉత్తరంలోనే చూసింది. ఎంత అద్భుతంగా రాశారు.

"నెలలు తరబడి టూర్లుచేసే ఆ మెడికల్ కంపెనీలో ఉద్యోగం మాని మరో దాంట్లో చూసుకొమ్మని వందసార్లు రాశాను... వినడు చవట... జవాబు రాయమ్మా!" మామగారు అలా అన్నప్పుడు రాయడానికి ఎంత సిగ్గుపడిందో తనొక్కర్తికే తెలుసు.

ఆరోజునించీ నెలకో ఉత్తరం వచ్చేది.

తను జవాబు రాసేది.

తన పుట్టింటివారు అప్పుడప్పుడూ చూడ్డానికి వచ్చి వెళ్ళేప్పుడు ఇచ్చిన డబ్బులు డిబ్బీలోవేసి దాచుకుని అది బాగా నిండాక బ్రద్దలు కొట్టి భర్తకోసం సంతలో చెప్పులూ, బట్టలూ కొనేది. ఖాళీ వున్నప్పుడు పచ్చగుడ్డల మీద ఎరుపురంగు చిలక బొమ్మలుకుట్టి భర్తకోసం జేబురుమాళ్ళు తయారుచేసేది.

పగిలిపోయిన రంగు రంగుల గాజుపెంకుల్ని దీపం వేడి చేసి దండలు చేసేది. మడత మంచం గుడ్డలూ, కుర్చీ గుడ్డలూ నేయించేది. లేసు అల్లడం నేర్చుకుని ద్వారాలకు గుడ్డలు అల్లేది. వాటన్నిటినీ ప్రకాశం ఇక్కడుండే రోజుల్లో బట్టలు పెట్టుకున్న పెద్ద పాతకాలం ట్రంకుపెట్టెలో దాచి తాళంకప్ప వేసేది. అప్పుడప్పుడూ పెట్టె తెరచి వాటిని చూసుకుని మురిసిపోతూ ఎదురుగా భర్తని వూహించుకుని మాట్లాడేది. అతనింకా ఏవేవో కోరేవాడు. వాటన్నిటినీ అమరుస్తాననేది. మనం చిన్న కుటీరం నిర్మించుకుందాం అందులో ఇవన్నీ అలంకరించుకుందాం అనేవాడు. కొండంత పొంగిపోయేది.

నిత్యం అదే తలంపులో వుంటూ ఏదేదో తల్చుకుని నవ్వుకుంటూ వుండేది. వూళ్ళో చూసేవాళ్ళు ఈ అందమైన మాస్టారి కోడలు మనల్ని చూసేనని అపోహ పడేవాళ్ళు, ఆమెకోసం ప్రయత్నాలు కూడా ఆరంభించారు.

వాళ్ళలో ముఖ్యుడు లాంచీ రేవులో టిక్కెట్ల గుమాస్తా గవర్రాజు. వాడికున్న చొరవ, ధైర్యం సామాన్యమైనవి కావు.

తన ధ్యాసలో తనుండగా పక్కన ఎంతమంది వున్నాసరే చాలాసార్లు ఆమె భుజం, చెయ్యి పట్టుకునే ప్రయత్నం చేశాడు. తన లోకంనించి ఈ లోకంలోకి వచ్చిన ఆమె అతను చేసిన దానికి క్రుంగిపోయి గోదావరిలో పదిసార్లు స్నానంచేసి తన ప్రియుడికి మాత్రమే సొంతమైన, పవిత్రమైన దేహాన్ని ఆ నీచుడు స్పర్శతో కళంకితం చేశాడని భావించి వాడెక్కడయితే ముట్టుకున్నాడో అక్కడ ప్రాయశ్చిత్తంగా రచ్చలు వేసుకునేది.

గవర్రాజు ఆమె ఏకాంతంగా ఎక్కడ దొరుకుతుందా అని సమయం కోసం చూస్తున్నాడు. అవకాశమే దొరికితే వాడు అనుకున్నది సాధించడం ఖాయం.

## 3

మైదానం దగ్గర మన తోటలోకి వింతయిన వెచ్చదనాన్ని మిళితం చేసుకుని శీతలం వింత ప్రవేశం చేసింది కదూ? నీలి ఆకాశంలో పయనిస్తున్న కొంగల బారులు పహాడీరాగంలో స్వరాల్ని రచిస్తూ 'ఆజారే పరదేశీ' అని పాడుతున్నాయా? పాలపిట్టలు గుంపులు గుంపులుగా ఎగిరి జంటలు జంటలుగా విడిపోయి గుబురు కొమ్మల్లో దాక్కుంటున్నాయి...ఔనా?

అక్షరాల్లో మాత్రమే అనుభూతుల్ని నింపి జ్వాల రగిలించకు. ఎన్నాళ్ళీ నిరీక్షణ అంటూ నువ్వు ఆలపించేపాట ఇప్పుడే నా చెవులకందింది ప్రియా...

ఆరోజు అందిన ఉత్తరం చదువుతూండగా–

ఉవ్వెత్తున లేచిన గోదావరి గాలికి ఆమె చేతిలో ఉత్తరం ఆకాశంలోకి ఎగిరింది. ఆమె కెవ్వున అరిచింది.

లేఖ ఇంకా గాలిలో విన్యాసం చేస్తూనే వుంది. చేతిలో బిందెను కింద వదిలేసిన ఆమె దానికోసం కృష్ణాష్టమి నాటి గొల్లపిల్లాడిలా ఆకాశంలోకి ఎగిరెగిరి ఆయాసపడుతుంది. అలా గాలిలో ఎగురుతూ గోదావరి నీటిలో పడాల్సిన ఉత్తరం వద్దునే ఉన్న ఎత్తయిన తుమ్మచెట్టు కొమ్మకి అంటుకుపోయింది.

క్షణం నిట్టూర్చి చెట్టు దగ్గరకు పరుగెత్తింది. చీరకొంగు పైకి దోపుకుని వద్దునే కొమ్మలు గోదావరివైపుకి వాలివున్న చెట్టుమీదకి ప్రయాసతో పాకి ముళ్ళకొమ్మకి అంటుకుపోయిన తన ప్రియుడి లేఖ దగ్గరకు చేరి దాన్ని అందుకోబోతూ ఆగి విస్తుపోయి చూసింది ఆ దృశ్యాన్ని.

తన ప్రేమలేఖ నీడలో అందమైన ఒక పక్షుల జంట మౌనంగా భాషిస్తుంది. ఆ జంటనే చూస్తూ అలా ఆగిపోయిందామె.

సూర్యాస్తమయం అవుతుంది.

గోదావరి మధ్యలో ఉన్న పట్టిసీమ గుడిగంటలు మోగుతున్నాయి.

గాలి ముమ్మరంగా వీస్తోంది.

నీళ్ళలో ప్రయాణంచేసే గూటిపడవలమీద తెరచాపలు పైకి లేస్తున్నాయి. ప్రకృతిలో చీకటి తెర చిక్కగా అల్లుకుపోతుంది. పక్షుల జంట ఇంకా మౌన భాష్యం చేస్తూనే ఉంది. పెద్దవైన తన కళ్ళని మరింత పెద్దవి చేసి చూస్తూనే వుందామె.

చీకటి బాగా చిక్కబడింది.

గోదావరిలో వెళ్తున్న పడవల్లో దీపాలు వెలుగుతున్నాయి.

గాలి ఉధృతం అయింది.

ఏటివద్దున జన సంచారం లేదు.

లేఖ నీడలో భాషించుకున్న పక్షుల జంట వెళ్ళిపోయింది.

ముళ్ళకొమ్మకి అంటుకున్న నీలం రంగు ఇన్లాండ్ లెటరు చీకటిగా నల్లగా మారింది.

ఏటి వడ్డున వెళ్తున్న గవర్రాజు చేతిలో టార్చిలైటు కాంతి పొరపాట్న తుమ్మచెట్టు కొమ్మమీద పడింది.

కొమ్మమీద రాధని స్పష్టంగా చూసిన గవర్రాజు అటువైపు నడిచాడు.

అక్కడా నదిపై వింత వెన్నెల పరుచుకుపోతున్న సమయమిది కదూ? ఆలోచనా సులోచనాల్ని ఆహారం చేసుకుని నది మధ్య నాకోసం నువ్వు వేచి చూస్తున్న సమయమిది. అవునా?

నేనొచ్చే సమయం ఆసన్నమయింది ప్రియా! క్షణాల్ని యుగాలుగా చేసుకుని నాకోసం ఎదురుచూస్తున్న నీకోసం నేను వచ్చే సమయం ఆసన్నమయింది...

గతంలో భర్త రాసిన ఉత్తరంలో వాక్యాల్ని స్మరిస్తూ ఆ చీకట్లో కొమ్మమీద అలాగే ఉండిపోయింది రాధ.

గవర్రాజు టార్చిలైటు ఆర్పేశాడు. చప్పుడు చెయ్యకుండా ఒకో అడుగు ముందుకు వేస్తున్నాడు. ఆ చీకటిలో అతని శరీరం వెచ్చగా తయారవుతోంది. చలిలో చిరుచెమటలు పడుతున్నాయి. నడుస్తున్న వాడల్లా పక్కకి చూశాడు. దూరంగా నేరేడు చెట్టు దగ్గర హరికేన్ లాంతరు చిత్రంగా కదుల్తూ కన్పించింది. ఇదేంటి అనుకున్నాడు. తనని రమ్మన్నట్టు ఎవరో లాంతరు ఊపుతున్నారు. చిత్రంగా ఉందే అనుకుని అటువైపు కదలబోతూ రాధ జారిపోద్ది అనుకుని అటుగాక తుమ్మ చెట్టువైపే నడక సాగించాడు.

ఆగు నువ్వక్కడే వుండు నేనే వస్తున్నాను.

మన ప్రేమామృతాన్ని అక్కడే పంచుకుందాం.

నాకోసం ఎదురుచూడ్డంలో నరకం అనుభవిస్తున్నావు కదూ? జీవితంలో మాధుర్యం అంతా ప్రియుడికోసం ఎదురుచూడ్డంలోనే వుంది ప్రియా...నిజం!

కొమ్మమీది రాధ అలానే వుంది.

తుమ్మ చెట్టుకి దగ్గరయిపోతున్నాడు గవర్రాజు.

ఎన్నాళ్ళగానో ఎదురుచూస్తున్న అవకాశం ఇప్పుడు దొరికినందుకు తమాషా అయిన ఆనందంతో వాడి నరాలు జివ్వుమంటున్నాయ్! మళ్ళీ నేరేడు చెట్టు దగ్గర

చప్పుడు. రమ్మని సైగలు. ఇదేంట్రా గొడవ చిత్రంగా ఉందే అనుకుని క్షణం ఆగాడు.

నా ప్రేమలేఖల్లో ఆలోచనల్ని రమించే నువ్వు అక్కడ రేపటి నిజాలు స్పృశించే నేను యిక్కడ వర్తమానం రుగ్మతల్నుంచి పారిపోతూ కలల సరస్సులోకి లలిత లలిత ఉషాకాంత వడిలోకి జారిపోతున్నాం కదూ ప్రియా!

కొమ్మమీది రాధ అలానే ఉంది.

గవర్రాజు చెట్టుదాకా వచ్చేశాడు. మళ్ళీ నేరేడు చెట్టుదగ్గర శబ్దం. ఏంటది దెయ్యాలుగాని మనతో సరసాలాడుతున్నాయా! మళ్ళీ లాంతరు కదిలింది. దాని అంతు చూడాలని అటు పరుగెత్తాడు.

నేరేడు చెట్టుని సమీపించాడు. చూస్తే అక్కడేంలేదు. ఇందాక కన్పించిన లాంతరు లేనేలేదు. ఏంటీ అయోమయం అనుకుని తుమ్మచెట్టు దగ్గరకు పరుగెత్తాడు. టార్చివేసి చూస్తే చెట్టుమీద రాధలేదు.

ఏంటీ మాయ! నిజమా-కలా? టార్చితో ఆ ప్రాంతమంతా వెదికాడు. వూహు రాధ కన్పించలేదు. పిచ్చెక్కినట్టు తిరిగాడు గవర్రాజు.

# 4

గ్రామంలో అంతా మత్తు నిద్రలో ఉన్నారు. అక్కడక్కడా ఉన్న వీధి దీపాలు మందకొడిగా వెలుగుతున్నాయి. కోదండ రామాలయం ముందు పడిపోయిన ప్రహరీ గోడ దగ్గర సూడికుక్క బాధగా మూల్గుతుంది. దూరంగా ఉన్న చెరకు తోటల్లోంచి నక్కల అరుపులు అస్పష్టంగా విన్పిస్తున్నాయి. జీవనదిలో ప్రయాణిస్తున్న భద్రాచలం లాంచీలో అలికిడిలేదు. ఆగాగి వీస్తున్న గాలిలో ఉధృతం లేదు.

ఆ నిశ్శబ్దమైన చీకటిరాత్రి చేతిలో లాంతరుతో కోడల్ని తీసుకుని గబగబా నడుస్తున్నారు విశ్వనాథం మాస్టారు.

చెక్కగేటు తెరచుకుని లోనికి వచ్చాక తలుపువేసి ఆలసటతో పడక కుర్చీలో వాలిపోయారు.

"మరీ పొద్దు పోయేదాకా గోదారి వడ్డున తిరక్కమ్మా!" అని కోడలితో చెపుదాం అనుకున్నారు. కానీ తన ప్రాణానికి ప్రాణమయిన కొడుకుని ప్రాణప్రదంగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Gokulamlo+Radha**

* * *